
బిగ్ బాస్
గంగవ్వపై కేసు
నమోదు.
ఎందుకంటే.?
8 లో..

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..



సంపుటి : 22 సంచిక : 318 | శుక్రవారం అక్టోబర్ 25 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5




# షీ టీమ్స్ కు పదేళ్లు..
## నెక్ట్స్ ప్లాన్ ఇదే..

కబురు, హైదరాబాద్ అక్టోబర్ 24
మహిళలను వేధింపుల నుంచి రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషించిన షీ టీమ్స్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా.. అడిషనల్ డీజీపీ సీఐడీ, ఉమెన్ సేఫ్టీ వింగ్ శిఖా గోయల్ షీ టీమ్స్ సేవలను గుర్తు చేశారు. పబ్లిక్, సైబర్ స్పేస్?లలో వేధింపులను ఎదుర్కొంటున్న మహిళలకు మద్దతుగా తెలంగాణ షీ టీమ్స్ మొదటి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. 2018లో మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక విభాగంగా ఏర్పడినప్పటి నుంచి షీ టీమ్స్ మహిళా భద్రతనే లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు సేఫ్ అండ్ సెక్యూరిటీ ప్రొవైడ్ చేయడంలో షీ టీమ్స్ ముందుందని గుర్తుచేశారు. వేధింపులు.. బెదిరింపులు లేకుండా, బాలికలపై, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో షీ టీమ్స్ సమర్థవంతంగా పనిచేసిందని శిఖా గోయల్ తెలిపారు.

### షీ టీమ్స్ సేవల గురించి శిఖా గోయల్ ఇంకా ఏం చెప్పారంటే..

» అక్టోబర్ 24, 2014లో హైదరాబాద్ నగరంలో షీ టీమ్స్ ప్రారంభించారు

» హైదరాబాద్ నగరంలో షీ టీమ్స్ సాధించిన అద్భుతమైన విజయంతో తెలంగాణ రాష్ట్రమంతట షీ టీమ్స్ విస్తరించింది

» ప్రజల నుంచి సానుకూలత, మంచి స్పందన, ఫ్రెండ్లీ పోలీసింగ్, ఉమెన్ సేఫ్టీ, సెక్యూరిటీ ఇవ్వడంతో దేశంలోని వివిధ రాష్ట్ర పోలీస్ సంస్థలు షీ టీమ్స్ ను అనుసరించాయి

» షీ టీమ్స్ ప్రస్తుతం తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేస్తున్నాయి. భవిష్యత్తులో అన్ని పోలీస్ సబ్ డివిజన్లతో పాటు ప్రతి పోలీస్ స్టేషన్లో విస్తరించాలని ప్లాన్ చేస్తున్నాం

» ప్రస్తుతం షీ టీమ్స్ లో 30 పోలీస్ యూనిట్లలో 328 మంది అధికారులు పని చేస్తున్నారు

### సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్..
# రూ.358 కోట్ల విడుదలకు భట్టి ఆదేశాలు



కబురు, హైదరాబాద్ అక్టోబర్ 24
దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది.బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

### 2 లక్షల ఉద్యోగాలు కాదు..
# ఉన్నవి తీసేస్తున్నారు



కబురు, హైదరాబాద్ అక్టోబర్ 24
165 మంది ఏఈవోలు, 20 మంది కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడం దారుణమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. కాంగ్రెస్ అంటే ఉద్యోగుల సంక్షోభ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. అడ్డగోలు సాకులతో వారిని సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. హక్కులు అడిగితే సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల మాట అటుంచితే.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారని విమర్శించారు. ఎల్లప్పుడూ ప్రభుత్వ ఉద్యోగులకు భారాస అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సస్పెండ్ చేసిన వారిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.


### తెలంగాణలో
# రెడ్ బుక్ ఓపెన్ చేస్తాం
## -పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్



బీఆర్ఎస్ హయంలో అధికార దుర్వినియోగం చేసిన వారిపై త్వరలోనే రెడ్ బుక్ ఓపెన్ చేసి వారిపై చర్యలు తీసుకుంటామని పీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ అన్నారు. అక్టోబర్ 24న గాంధీభవన్లో ఆయన మాట్లాడారు.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రైతులను నిలువున మోసం చేశారని కేవలం ఎలక్షన్లు వచ్చినప్పుడే శాంపిల్గా దళితబంధు, రైతుబంధు ఇచ్చి ఓట్లు దండుకున్నారు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. 'కేంద్రం నల్ల చట్టాలను తెచ్చి వ్యతిరేకించిన రైతులను ఇష్టం వచ్చిన్నట్లు కోట్టారు. అప్పుడు బీఆర్ఎస్ పోరు బాట ఎందుకు చేయలేదు. ఎందుకు బీజేపీని ప్రశ్నించలేదు. కేటీఆర్ కు సీఎం కుర్చీ గురించి మాట్లాడేందుకు అర్హత లేదు.

### కాళేశ్వరం ఆలోచన
# కేసీఆర్ దే !

- సీఎం సమీక్షకు పిలిచే వరకు మాకేం తెలియదు
- లొకేషన్ ఆధారంగా డీపీఆర్ లో మార్పులు
- కమిషన్ ఎదుట ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు
- నిరాధార వ్యాఖ్యలు చేయొద్దన్న కమిషన్
- డీపీఆర్ తయారీపైనే ప్రశ్నల వర్షం



హైదరాబాద్:
కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ పై ఇవాళ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ ప్రశ్నించింది. నిజాలు మాత్రమే చెప్పాలని, డాక్యుమెంట్లను ఆధారంగా చూపాలని హెచ్చరిస్తూ ప్రశ్నల వర్షం కురిపించింది. కమిషన్ ముందు నిరాధార వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. కాళేశ్వరం డీపీఆర్ తయారీ నిర్ణయం ఎవరు ఎప్పుడు తీసుకున్నారని అడగగా.. 2016లో అప్పటి ముఖ్యమంత్రి రివ్యూ ఏర్పాటు చేశారని, ఆయన ఆధ్వర్యంలో నిర్ణయం జరిగిందని చెప్పారు.కాళేశ్వరం ఆలోచన గత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని చెప్పారు. ఆయన రివ్యూకు పిలిచే వరకు తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. కేంద్ర జలవనరుల సంఘం ఆమోదం తర్వాత మార్పులు జరిగాయా..? అని ప్రశ్నించగా.? సైట్ కండిషన్ ఆధారంగా మార్పులు జరిగాయని వివరించారు. ఎవరు మోడిఫికేషన్ చేశారన్న కమిషన్ ప్రశ్నకు.. హై పవర్ కమిటీ ఆదేశాల మేరకు చేశామని చెప్పారు. మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సూచించిందన్నారు. ప్రభుత్వం, అధికారుల ప్రమేయం లేకుండానే వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించింది.

### మేం సియోల్ నుంచి వచ్చేలోపే
# గత ప్రభుత్వ కుంభకోణం



కబురు, హైదరాబాద్ అక్టోబర్ 24
గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అప్పట్లో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారన్నారు. "కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళి లోపే టపాసులా పేలుతుంది. మేం సియోల్ నుంచి హైదరాబాద్‌లో దిగేలోపే పేలుతుంది. అరెస్టు చేయలా.. జీవితకాలం జైలులో పెట్టాలా అనేది చట్టం చూసుకుంటుంది. ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుంది.. మా నిర్ణయం కాదు. తాతలు, తండ్రుల ఆస్తుల్లాగా చట్టాలను అతిక్రమించి సంపాదించారు. వారంతా ఫలితాలు అనుభవిస్తారు" అని పొంగులేటి తెలిపారు.

### లైఫ్ సైన్సెస్‌కు ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా తెలంగాణ



తెలంగాణలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్‌ల్యాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్‌ల్యాండ్‌కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం సచివాలయంలో శ్రీధర్ బాబుతో భేటీ అయింది.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# ఈ భేటీ శుభ పరిణామం



అయిదేళ్ల తర్వాత నైరుతి రష్యాలోని కజన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల మధ్య బుధవారం ద్వైపాక్షిక సమావేశం జరిగింది. బ్రిక్స్ శిఖరాగ్ర భేటీ సందర్భంగా రెండు దేశాల అధినేతల మధ్యా చర్చలు జరగటం శుభపరిణామం. డెస్పాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో ఇరు దేశాల సైన్యాల గస్తీకి రెండురోజుల క్రితం అవగాహన కుదరటంతో అధినేతల భేటీ సాధ్యమైంది. ఈ విషయాన్ని మన విదేశాంగ మంత్రి జైశంకర్ సోమవారం ప్రకటించటం... దానికి అనుగుణంగా చైనా వైపునుంచి కూడా ప్రకటన జారీకావటంతో వాతావరణం తేలికపడింది. అయితే గతాన్ని అంత తేలిగ్గా మరిచిపోరాదు. సరిగ్గా అయిదేళ్లనాడు ఇదే నెలలో తమిళనాడులోని మహాబలిపురం వేదికగా ఇరు దేశాధినేతలూ కలుసుకోగా ఆ తర్వాత ఏడాది తిరగకుండానే సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి చైనా తన నైజం చాటుకుంది. దాంతో ఇరు దేశాల సంబంధాలూ కనీవినీ ఎరుగనంతగా దెబ్బతిన్నాయి. నిజానికి అంతక్రితం 2018లో మోదీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సంప్రదింపుల కోసం వూహాన్ తరలివెళ్లిన నాటికే డోక్లాంలో రెండు దేశాల సైనికుల మధ్యా 73 రోజులపాటు ఘర్షణ వాతావరణం కొనసాగింది. డోక్లాం చిన్న అపశ్రుతి మాత్రమేనని, అంతా చక్కబడిందని అనుకుని మహాబలిపురంలో జిన్‌పింగ్‌కు ఘనమైన ఆతిథ్యం అందించిన కొద్దికాలా నికే మళ్లీ సరిహద్దుల్లో సమస్యలు తలెత్తాయి. 2020 ఏప్రిల్‌లో చైనా సైనికులు వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ)ను అతిక్రమించి గాల్వాన్ లోయలో చొరబాట్లకు పాల్పడ్డారు. తూర్పు లద్దాఖ్‌లోని ప్యాంగ్యాంగ్, డెస్పాంగ్, హాట్‌స్ప్రింగ్స్ తదితరచోట్ల ఆక్రమణలకు దిగి అక్కడ మన సైనికులు గస్తీ తిరగడానికి వీల్లేదని పేచీకి దిగారు. కర్రలు, ఇనుపరాడ్లతో మన జవాన్లపై దాడికి దిగి 21 మంది ఉసురు తీశారు. అంతంతమాత్రంగా సాగుతూవచ్చిన సంబంధాలు కాస్తా ఆ తర్వాత పూర్తిగా పడకేశాయి. సరిహద్దు వివాదాలపై ఇరు దేశాల సైనిక కమాండర్ల మధ్య సంప్రదింపులు జరుగుతున్నా, అడపా దడపా సేనల ఉపసంహరణ జరిగినా మునుపటి సాన్నిహిత్యం లేదు. రెండు దేశాల విదేశాంగ మంత్రులూ 2020 సెప్టెంబర్‌లో సమావేశమై ఉద్రిక్తతల ఉపశమనానికి పంచసూత్ర పథకం రూపొందించారు. రక్షణ మంత్రుల స్థాయిలో కూడా చర్చలు జరిగాక వివాదాస్పద ప్రాంతాల నుంచి సైన్యాలను ఉపసంహరించుకోవాలన్న నిర్ణయం కూడా తీసుకున్నారు. కానీ సమస్యలు పూర్తిగా సమసిపోలేదు. 2022లో బాలిలో జరిగిన జీ–20 శిఖరాగ్ర సదస్సు, నిరుడు జోహన్నెస్ బర్గ్‌లో నిర్వహించిన బ్రిక్స్ అధినేతల సదస్సు సందర్భాల్లో మోదీ, జిన్‌పింగ్‌లు కలిసిన మాట వాస్తవం. అయితే అవి ముక్తసరి, మర్యాదపూర్వక భేటీలు మాత్రమే. ఆ తర్వాత ఎల్ఏసీలో పరిస్థి తులు స్వల్పంగా మెరుగుపడ్డాయి. అయినా మన హిమాచల్‌ప్రదేశ్ గ్రామాలకు చైనా తనవైన పేర్లు పెట్టడం, సరిహద్దుల్లో కొత్త గ్రామాలు సృష్టించటంవంటి గిల్లికజ్జాలకు మాత్రం కొదవలేదు. ఎల్ఓసీలో 45 ఏళ్లుగా ఇరు దేశాల సైనికులూ నిరంతరాయంగా గస్తీ కొనసాగిస్తున్న చోటులో చైనా దళాలు ఆక్రమణలకు దిగి ఇక్కడ గస్తీ కాయొద్దంటూ అభ్యంతరపెట్టడంతో 2020లో కొత్త వివాదం మొదలైంది. ఇలా మన జవాన్లు ఉండే చోటుకొచ్చి కవ్వింపులకు దిగి ఎదురుదాడి చేయ టమో, మానటమో మనవాళ్లే తేల్చుకోవాల్సిన స్థితి కల్పించటం చైనా మొదలెట్టిన కొత్త వ్యూహం. యథాతథ స్థితిని కాలరాసి ఆ ప్రాంతం ఎప్పటినుంచో తమదన్న తర్కానికి దిగటం చైనాకే చెల్లింది. 1962లో సైతం ఇలాంటి వైఖరితోనే మన దేశంపై దురాక్రమణకు తెగించింది. అంత వరకూ మన దేశం చైనాకు అన్నివిధాలా సహాయసహకారాలు అందజేసింది. చైనా ఆవిర్భావం తర్వాత దాన్ని గుర్తించటంలో మనం ముందున్నాం. ఆ తర్వాత 'పంచశీల' ఒప్పందం సైతం కుదిరింది. కానీ దానికి వెన్నుపోటు పొడిచింది చైనాయే. తాజాగా రెండు దేశాల మధ్యా సామరస్యత నెలకొనడానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ చొరవ తీసుకున్నారన్న కథనం వినిపిస్తోంది. రష్యాను అంతర్జాతీయంగా ఏకాకిని చేయాలని పాశ్చాత్య దేశాలూ, అమెరికా ప్రయత్నిస్తున్న తరుణంలో రష్యా తన ప్రయోజనాలు కాపాడుకోవాలనుకోవ టంలో వింతేమీ లేదు. ఉక్రెయిన్‌తో రష్యా సాగిస్తున్న యుద్ధంలో ఉక్రెయిన్‌కు భారీయెత్తున ఆయుధ సామగ్రి అందిస్తున్న ఆ దేశాలు రష్యాను ఆర్థిక ఆంక్షలతో కూడా దిగ్బంధించి దెబ్బ తీయాలని చూశాయి. ఆ తరుణంలో భారత్, చైనాలు రష్యానుంచి ముడి చమురు కొనుగోలుచేసి ఆదుకున్నాయి. అందుకే కావొచ్చు... ఆ రెండు దేశాలమధ్యా సామరస్యత సాధించి పాశ్చాత్య ప్రపంచానికి పుతిన్ షాక్ ఇచ్చారు. ఇరుగుపొరుగు దేశాలన్నాక సమస్యలు సహజం. ఇచ్చిపుచ్చు కునే ధోరణితో వ్యవహరించాలని, సామరస్యంగా మెలగాలని ఇరుపక్షాలూ అనుకున్నప్పుడు మాత్రమే అటువంటి సమస్యలు పరిష్కారమవుతాయి. అటు చైనాకు ఆర్థికరంగంలో సమస్యలు ముంచుకొస్తున్నాయి. అక్కడ హౌసింగ్ రంగం తీవ్రంగా దెబ్బతిని దాని ఆర్థిక వ్యవస్థను ఛిన్నా భిన్నం చేసింది. రుణభారం తడిసి మోపెడైంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో దాన్ని సక్రమంగా పరిష్కరించకపోతే చైనాయే కాదు... చైనాతోపాటు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ దెబ్బతింటాయి. భారత, చైనాలు రెండూ జనాభాపరంగా ఒకటి, రెండు స్థానాల్లో ఉన్నాయి. అతి పెద్ద మార్కెట్‌గల భారత్‌తో సంబంధాలు మెరుగుపడితే తన ఆర్థిక వ్యవస్థ మళ్లీ పుంజుకోవటానికి ఆ చర్య తోడ్పడుతుందన్న వివేకం చైనాకు ఉండాలి. అధినేతల మధ్య అవగాహన ఆచరణలో కనబడాలి. మాటకూ, చేతకూ పొంతన కుదరాలి. అప్పుడు మాత్రమే చెలిమి వర్ధిల్లుతుంది.

# శాంతిభద్రతలే ముఖ్యం.. దాదాగిరి ఇక నడవదు..
# హైదరాబాద్ కొత్వాల్ స్ట్రాంగ్ వార్నింగ్..!



హైదరాబాద్ మహానగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ కొత్వాల్ సీవీ ఆనంద్ హెచ్చరించారు. అదనపు జిల్లా మేజిస్ట్రేట్ హోదాలో కార్యనిర్వాహక న్యాయస్థాన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో అందజేసిన సమాచారంపై సమీక్షించారు. ఇటీవల నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో చోటుచేసుకున్న రాజకీయ ప్రత్యర్థుల మధ్య జరిగిన ఉద్రిక్తతను సమీక్షించారు.

**నాంపల్లి నియోజకవర్గంలో రాజకీయ వైరం**

నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో AIMIM పార్టీకి చెందిన ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ ఫిరోజ్ ఖాన్ మధ్య తీవ్రమైన రాజకీయ వైరం నెలకొంది. ఈ రెండు నేతల రాజకీయ వ్యత్యాసాలు మరియు అనుచరుల మధ్య విభేదాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంతో నియోజకవర్గంలో శాంతి భద్రతలు తరచూ ప్రశ్నార్థకంగా మారాయి.

**సంఘటన వివరాలు**

కొద్ది రోజుల క్రితం మహ్మద్ మజీద్ హుస్సేన్ తన అనుచరులతో కలిసి ఫిరోజ్ గాంధీ నగర్‌లో సిసి రోడ్డుకు సంబంధించిన సివిల్ పనులను పరిశీలించేందుకు వెళ్లారు. అదే సమయంలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన మహ్మద్ ఫిరోజ్ ఖాన్ కూడా తన అనుచరులతో అక్కడకు చేరుకున్నారు. ఇద్దరు నాయకుల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. ఇరువర్గాల అనుచరులు పరస్పర విరుద్ధంగా వ్యవహరించడం వలన ఆ ప్రాంతంలో ప్రజలలో భయాందోళనలు ఏర్పడ్డాయి, మరియు అక్కడి శాంతి భద్రతలు భంగం కలిగించాయి.

**పోలీసుల జోక్యం**

ఆ ప్రాంతంలోని పరిస్థితులు తీవ్రతరమవుతుండగా, హుమాయున్ నగర్ పోలీసులు ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టేందుకు దాడి చేశారు. శాంతి భద్రతలను పునరుద్ధరించేందుకు పోలీసులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకున్నారు. ఇరువర్గాలపై చట్టప్రకారం కేసు నమోదు చేశారు.

**పోలీస్ కమిషనర్ సమీక్ష**

ఈ సంఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు హుమాయున్ నగర్ ఎస్‌హెచ్‌వో సమర్పించిన సమాచారాన్ని సమీక్షించారు. ఎస్‌హెచ్‌వో నివేదిక ఆధారంగా, ఇరువర్గాల మధ్య తీవ్ర రాజకీయ వైరం ఉంది. వారి తప్పుడు చర్యలు భవిష్యత్తులో శాంతికి పెద్ద ముప్పుగా మారే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ సమాచారంపై విచారణ చేపట్టిన కమిషనర్ ఇరువర్గాల ప్రతినిధులను వ్యక్తిగతంగా పిలిచి వారి వాదనలు విన్నారు. ఇరువర్గాల నాయకులు వారి వాదనలు విన్న కమిషనర్, ఇలాంటి రెచ్చగొట్టే చర్యల నుండి దూరంగా ఉండాలని కఠినంగా హెచ్చరించారు.

**కోర్టు ఆదేశాలు**

కోర్టు విచారణ అనంతరం, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఈ కేసును తదుపరి విచారణకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం, ఎవరైనా వ్యక్తి లేదా సమూహం భవిష్యత్తులో శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉంటే, వారికి షరతులతో కూడిన బాండ్ అమలు చేయాల్సి వస్తుందని సీపీ వార్నింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించగల వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీ ఆనంద్ నిర్ణయించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా ఉండటానికి ఇరువర్గాలపై నిఘా ఉంచాలని కొత్వాల్ సూచించారు.

# ఏది పడితే అది షేర్ చేస్తే.. ఇక 'కటకటాలే'..




దేశ విదేశాల్లో ఎక్కడి నుంచైనా మతకలహాలు సృష్టించే విధంగా మతాలను కించపరిచే విధంగా వీడియోలు మెసేజెస్ పోస్ట్ చేస్తున్న వ్యక్తుల్ని హైదరాబాద్ పోలీసులు గుర్తించారు. ఇకపై శాంతి భద్రతలను భంగం కలిగించే విధంగా పోస్ట్ పెట్టిన వారిపై ఉక్కుపాదంతో అణిచివేస్తూ రౌడీషీట్ కూడా ఓపెన్ చేస్తామని హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు హెచ్చరించారు. ఈ మధ్య హైదరాబాద్లో జరిగిన కొన్ని మార్ఫింగ్ వీడియోల వల్ల అనేక సమస్యలు తలెత్తాయని పోస్టులు చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించామని వివరించారు. సోషల్ మీడియాలో ఏదైనా వీడియో మెసేజ్ వస్తే సమాచారం పూర్తిగా తెలుసుకోవాలని పోలీసు అధికారులు ప్రజల్ని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఇష్టానుసారంగా వీడియోస్ మెసేజెస్ ఫార్వర్డ్ చేసి శాంతి భద్రతలను భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టం తన పని చేసుకుంటూ పోతుందని టాస్క్ ఫోర్స్ అడిషనల్ డీసీపీ అంది శ్రీనివాస్ టీవీ ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. సికింద్రాబాద్ ఘటన తర్వాత హైదరాబాద్ పాతబస్తీ రైన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్టేటస్ పెట్టిన వ్యక్తికి భాష రాదు, ఆందోళన చేసిన స్థానికులకు పూర్తి సమాచారం లేకపోవడంతో సమస్యలు తలెత్తాయని డీసీపీ వివరించారు.

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్..
# రూ.358 కోట్లు విడుదలకు భట్టి ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

డీపీఆర్ కి ఇచ్చిన రూ. 140 కోట్లు తప్ప ఒక్క రూపాయి కూడా మూసీకి ఖర్చు పెట్టలేదు. ప్రతిపక్షాలు వాస్తవాలకు దగ్గరగా మాట్లాడాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా పది నెలల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. మా సోషల్ మీడియా ప్రజాస్వామ్య యుతంగా నడుస్తుంది. బీజేపీ, బీఆర్ఎస్ సోషల్ మీడియా అంతా అప్రజాస్వామ్యంగా నడుస్తుంది. కేటీఆర్ బయటి దేశాల నుంచి సోషల్మీడియాకు కోట్లను ఖర్చు పెట్టి నడిపిస్తుండు. మూసీ, హైడ్రాపై ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారు. డబ్బుల కోసమే ప్రాజెక్టులు కట్టి డబ్బులు దండుకున్నవారే మూసీపై ప్రజలను మభ్యపెడుతున్నారు. కేటీఆర్ విష ప్రచారాన్ని ప్రజలు నమ్మరు. పదేండ్ల బీఆ ర్ఎస్ పాలనలో 8 లక్షల కోట్ల అప్పులు చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజాపాలన కొ నసాగిస్తున్నం. హైదరాబాద్ బాగును కోరుకునే వారు మూసీ ప్రక్షాళనకు అడ్డుకోరు. ప్రజలు కూడా వాస్తవాలను గ్రహించాలి. మూసీ ప్రక్షా ళనకు సహకరించాలి' అని పీసీసీ చీఫ్ అన్నారు.

# లైఫ్ సైన్సెస్‌కు ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

రైన్‌ల్యాండ్ మంత్రి డానియెల్ బృందం, చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కలిసి పెట్టుబడులపై మంత్రితో చర్చించారు. ఫార్మా ఉత్పత్తులు, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు కావడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చించారు. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణ అగ్రగామిగా ఉందని ఈ సందర్భంగా జర్మనీ బృందానికి శ్రీధర్ బాబు తెలిపారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక పరిశోధనలను ప్రోత్సహించే విధంగా ప్రపంచ స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించామన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణ ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. హైదరాబాద్‌లో జరిగే బయో ఆసియా–2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు.. ప్రతినిధుల బృందాన్ని కోరారు. రైన్‌ల్యాండ్, తెలంగాణ రాష్ట్రాలు ఇకపై పరస్పర సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్‌ల్యాండ్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని మంత్రి డానియెల్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది.

# కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో కీలక పరిణామం..
# ఇక మీదట ఎవరి దారి వారిదే..!



కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 35 రోజులపాటు జైల్లో ఉన్న తర్వాత జానీ మాస్టర్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అక్టోబర్ 18న తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన జానీ మాస్టర్ కు గురువారం కండిషనల్ బెయిల్ కు మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. లైంగిక ఆరోపణల నేపథ్యంలో సెప్టెంబర్ 15న జానీ మాస్టర్ పై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇదే కేసులో సెప్టెంబర్ 19న జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుండి జానీ మాస్టర్ చంచల్‌గూడ జైల్లోనే ఉంటున్నారు. జానీ మాస్టర్ కు ఈ కేస్ కారణంగా వచ్చిన నేషనల్ అవార్డును సైతం రద్దు చేశారు. మొదట అవార్డు వచ్చిన కారణంగా రంగారెడ్డి కోర్టు సైతం మధ్యంతర బెయిలు జానీ మాస్టర్ కు మంజూరు చేసింది. కానీ లైంగిక ఆరోపణలకు వేసుకోవడంతో అవార్డును రద్దు చేస్తూ ప్రకటన విడుదల చేశారు. దీంతో జానీ మాస్టర్ కు మంజూరు అయిన మధ్యంతర బెయిల్ ను రద్దు చేయాలని పోలీసులు కోర్టును ఆశ్రయించారుదీంతో జానీ మాస్టర్ రంగారెడ్డి కోర్టులో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు . సుదీర్ఘ వాదన తర్వాత జానీ మాస్టర్ వేసిన బెయిల్ పిటిషన్‌ను రంగారెడ్డి కోర్టు తిరస్కరించింది. కింది కోర్టు తీర్పును సవాలు చేస్తూ జానీ మాస్టర్ హైకోర్టును ఆశ్రయించాడు. కేసుకు సంబంధించిన వివరాలు పరిశీలించిన తర్వాత జానీ మాస్టర్ కు హైకోర్టు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ మంజూరు చేస్తూ కొన్ని షరతులను విధించింది జైలు నుండి విడుదల అయ్యి బయటికి వచ్చిన తర్వాత బాధితురాలితో జానీ మాస్టర్ కానీ, జానీ మాస్టర్ కుటుంబ సభ్యులు కానీ ఆమె వ్యవహారాల్లో తలదూర్చకూడదని ఆదేశాలు జారీ చేసింది. బాధితురాలితో జానీ మాస్టర్ సంప్రదించకుండా ఉండాలని జానీ మాస్టర్‌కు హైకోర్టు షరతు విధించింది. గురువారం సాయంత్రం లేదా శుక్రవారం ఉదయం జానీ మాస్టర్ చెంచల్‌గూడ జైలు నుండి విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

# బిజెపి ధార్మిక పరిషత్ కన్వీనరుగా
# డాక్టర్ యోగిరాజ్ నియామకం

**కబురు న్యూస్,బోధన్,అక్టోబర్ 24 :** తెలంగాణా రాష్ట్ర ధార్మిక పరిషత్ (ఎండోమెంట్ సెల్ ) సభ్యుల నియామకాల్లో భాగంగా బోధన్ నియోజక వర్గ బీజేపీ ధార్మిక పరిషత్ (ఎండోమెంట్ సెల్ ) కన్వీనర్ బోధన్ పట్టణానికి చెందిన ప్రముఖ ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర నిపుణులు డాక్టర్. యోగిరాజ్ వైద్య, కో కన్వీనర్లుగా లోకేష్ గౌడ్,కమ్మరి పండరి,గంగాధర్ లను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝుల సూర్యప్రకాశ్ అధికార ఉత్తర్వుల ద్వారా ప్రకటించారు.యోగిరాజ్ వైద్య నియామకాన్ని ధ్రువపరుస్తూ,నిజామాబాద్ జిల్లా ఇంచార్జి గంటి నగేష్ శర్మ తెలిపారు.






## గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజిరెడ్డిని సత్కరించిన చైర్పర్సన్ దంపతులు ...





**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్24..** నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన అంతిరెడ్డి రాజిరెడ్డి ని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు ఘనంగా సత్కరించారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతి రెడ్డి రాజిరెడ్డిని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మ శరత్ రెడ్డి లు మర్యాదపూర్వంగా కలిశారు. పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దొడ్ల రవీందర్ రెడ్డి, నాయకులు సాగర్, అర్షద్ పాషా, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## మెడికవర్ లో ల్యాప్రోస్కోపి ద్వారా అరుదైన శస్త్రచికిత్స



**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 24 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఓ యువతికి ల్యాప్రోస్కోపి ద్వారా ఎలాంటి కోతలు లేకుండా కుడి వైపు కిడ్నిని తొలగించారు.గురువారం ఎల్లమ్మగుట్టలోని మెడికవర్ ఆసుపత్రిలో ప్రముఖ యూరాజిలిస్టు,ఎండ్రాలజిస్టు,లేజర్ సర్జన్ వైద్యులు ఎ.సతీష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నగరంలోని ఆటోనగర్ కు చెందిన 28 ఏళ్ళ వివాహిత యాస్మిన్ బేగం తీవ్ర నడుమునొప్పి,ఇన్ ఫెక్షన్,జ్వరంతో బాధపడుతూ,తనను సంప్రదించారన్నారు. దీంతో ఆమెకు వైద్య పరీక్షలు,సిటిస్కాన్ నిర్వహించారు.అలాగే కిడ్నిల పనితీరు కోసం హైదరాబాద్ లో టెస్టులు చేయించగా ఆమెకు కుడి వైపు కిడ్ని పనితీరు బాగాలేదని రిపోర్టులో తేలిందన్నారు.ఈ సమస్యతోనే యువతికి తీవ్రజ్వరం,ఇన్ ఫెక్షన్,నడుము నొప్పి వస్తున్నట్లు గుర్తించామన్నారు.సదరు వివాహితకు ల్యాప్రోస్కోపి ద్వారా పనితీరు బాగాలేని కుడి వైపు కిడ్నిని తొలగించడం జరిగిందన్నారు. ఎటువంటి కుట్లు లేకుండా కుడివైపు కిడ్నిని ల్యాప్రోస్కోపితో కి హెూల్ సర్జరీ ద్వారా తొలగించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వివాహిత ఆరోగ్యంగా ఉందన్నారు.ఒక కిడ్నితో కూడా అయిన మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చని,కానీ ఆహార సూత్రలతో పాటు జీవనశైలిలో చిన్నపాటి మార్పులతో ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు.అయితే సాధారణంగా పనితీరు బాగాలేని కిడ్నిని ఓపెన్ సర్జరీ ద్వారా తొలగిస్తారన్నారు.కానీ ల్యాప్రోస్కోపి ద్వారా పేషెంట్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కి హెూల్ సర్జరీ ద్వారా కిడ్నిని తొలగించడం జరుగుతుందన్నారు.ల్యాప్రోస్కోపి ద్వారా కిడ్నిని తొలగించడం నిజామాబాద్ జిల్లాలో మొదటిసారి అని వైద్యులు తెలిపారు.హైదరాబాద్ లోనే ఇటువంటి సర్జరీలు తరుచూ నిర్వహిస్తుంటారని,ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలో ల్యాప్రోస్కోపి ద్వారా కీ హెూల్ సర్జరీ నిర్వహిస్తున్నామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మత్తు వైద్యులు వను,ఆసుపత్రి ఇంచార్జి స్వామి,డీఏంఎస్ యాజ్ఞ,మార్కెటింగ్ హెడ్ వినయ్ లు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎగవేసిన ప్రభుత్వం... సీనియర్ నాయకులు షేక్ జుబేర్



రైతుల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ శ్రేణులు



**కబురు న్యూస్ మోస్రా అక్టోబర్ 24** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 15000 అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అందించాల్సిన రైతు భరోసా పథకాన్ని ప్రారంభించకపోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీల పేరుతో ప్రజలను, రైతులను మోసగించినందుకు నిరసనగా గురువారం మోస్ర మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే 100 రోజుల్లో 100% రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోచి గణేష్, మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ విట్టల్, అఫ్రోజ్, ప్రశాంత్, రాము, కొత్తిమీరకర్ విజయ్, ప్రశాంత్, గణేష్, అలీమ్,నరేందర్, మక్బూల్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కరెంటు చార్జీలు పెంచి మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

## తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ బి కేశవులు..

**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 24 :** విద్యుత్ పంపిణీ సంస్థల వార్షిక ఆదాయ వనరులపై విద్యుత్ నియంత్రణ మండలి నేడు నిజమాబాద్ లో బహిరంగ విచారణ చెపట్టడం వృథా ప్రయాసనేనని విద్యుత్ పంపిణీ సంస్థల కష్టాల్లో ఉన్నాయని ప్రచారం చేయడము ఫలితంగా భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో ప్రజల పై భారం మోపడం ప్రస్తుత పరిస్థితుల్లో ఏ మాత్రం మంచిది కాదని ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు విద్యుత్ నియంత్రణ మండలికి పంపిన లేఖలో పేర్కొన్నారు.విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని,విద్యుత్ అనేది రాష్ట్ర అభివృద్ధితో ముడిపడి న అంశమని అన్నారు.300 యూనిట్లు దాటితే ప్రస్తుతం యూనిట్‌కు రూ.10 ఫిక్స్‌డ్ ఛార్జీ వసూలు చేస్తున్నారని,ఆ పరిధి దాటితే ప్రస్తుతం ఉన్నదానికంటే 50 రూపాయాల వరకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని,ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని కోరుతున్నట్లు డాక్టర్ బి కేశవులు తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో డిస్కంలకు రూ.14 వేల 222 కోట్లు ఆదాయలోటు ఉన్నదని డిస్కంలు విద్యుత్ నియంత్రణ మండలికి పిటిషన్ దాఖలు చేశాయని,ఉత్పత్తి సంస్థల నుంచి కొంటున్న కరెంట్ కు వినియోగదారులకు పంపిణీ చేస్తున్న విద్యుత్కు భారీగా లోటు ఉందని డిస్కమ్ లు తెలుపుతున్నాయని,వాటిని పూడ్చుకునేందుకు చార్జీలు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని డిస్కంలు ఈఆర్సీ ఎదుట పిటిషన్ దాఖలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని డాక్టర్. కేశవులు తెలిపారు.గతంలో ప్రజలపై భారం వేయకుండా ట్రూఅప్ చార్జీల కోసం నెలకు వెయ్యి కోట్లు ప్రభుత్వమే భరించాలని,ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుందని వాపోయారు.సామాన్యుల గృహాలకు సంబంధించి బలంగా,పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ



అనే ప్రతిపాదన చేస్తున్నారని,ఇది చాలా అసంబద్ధమైన ప్రతిపాదన అని,ఇది పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమని డాక్టర్ కేశవులు పేర్కొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలవకుండా చూడాలి... జిల్లా కలెక్టర్



**కబురు న్యూస్ కామారెడ్డి అక్టోబర్ 24** వరి ధాన్యం సేకరణకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో వానాకాలం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2,320,సాధారణ రకానికి రూ. 2300-00 , సన్నారకం వడ్లకు అదనంగా రూ.500/- చెల్లించడం జరుగుతుందన్నారు. సన్నరకం ధాన్యం గుర్తించడానికి సన్నరకం ధాన్యం నింపిన బస్తాలకు ఏర్రదారంతో కుట్టి ఎస్ అనే అక్షరం ముద్రించాలనీ ఆదేశించారు. దొడ్డురకం ధాన్యం బస్తాలకు ఆకుపచ్చ దారంతో కుట్టాలని, రెండింటినీ వేరు వేరు లారీల్లో నింపి మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీటి వసతి, ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటుచేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా సహకార అధికారి రాంమోహన్, రమేష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న శాంతాపూర్ ప్రభుత్వ పాఠశాల

### సేంద్రీయ పద్ధతిలో పాఠశాల ఆవరణలో కూరగాయల సాగు

**కబురు న్యూస్ బిచ్కుంద అక్టోబర్ 24** బిచ్కుంద మండలంలోని శాంతాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనం పట్ల ఉపాధ్యాయులు కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో ఆకుకూరలు, కూరగాయల చెట్లను పెంచుతూ వాటి ద్వారా మధ్యాహ్న భోజనంలో సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను అందించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక



శ్రద్ధ కనబరుస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అత్తర్ బేగం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంజయ్య, గ్రామస్తులు అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ బహిరంగ సభకు తరలి రావాలి...

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 24**

ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే మాలల ఆత్మగౌరవ బహిరంగ సభకు బాన్సువాడ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలివెళ్దామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆత్మగౌరవ బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి మాలల సంఘం నాయకులు బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, నాయకులు చింతల గంగాధర్, ప్రశాంత్, సాయిలు, చిన్న సాయిలు, నాగభూషణం, అంజయ్య, ఆనంద్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర వ్యవసాయ కార్యదర్శిని కలిసిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్



**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 24**

రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పథకాలను అందజేయాలని కోరుతూ గురువారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ కార్యదర్శి దేవస్ చతుర్వేదిని ఆయన కార్యాలయంలో కలిసి కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను బలోపేతం చేసేందుకు సబ్సిడీ పథకాల ద్వారా తోడ్పాటు అందిస్తే రైతులు మరింత వ్యవసాయ రంగంలో రాణిస్తారన్నారు. సబ్సిడీ పథకాలపై వ్యవసాయ కార్యదర్శి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో మేనేజింగ్ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన మలిదశ ఉద్యమకారులు



**కబురు న్యూస్ అక్టోబర్ 24**

బాన్సువాడ నియోజకవర్గ మలిదశ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గురువారం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును కోకాపేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉడుత గంగాధర్ గుప్తా, సాయిబాబా, గంజివర్ చందు, మహేష్,భాస్కర్ గౌడ్, దండు విజయ్, గంగారం, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్24..**

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు గంజాయి, మత్తు, మాదక ద్రవ్యాల నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్కోటిక్ బ్యూరో ఏసీపీ సోమనాథం విచ్చేసి మాట్లాడారు. మత్తు, గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగంతో బ్రతుకులు ఆగమయి, జీవితం సర్వనాశనం అయిపోతుందని పేర్కొన్నారు. ఆరోగ్యం చెడిపోయి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిందని అన్నారు. ఈ సందర్భంగా యువత మత్తుకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నారని సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉండాలని విద్యార్థిని, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ బ్యూరో సిఐ పూర్ణేశ్వర్, ఠాణా ఎస్.హెచ్.ఓ. వెంకటనారాయణ, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన్ లో మన్మథ్ స్వామి పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్24..**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో శ్రీ క్షేత్ర కపిలధార్ మన్మథ్ స్వామి పుణ్యక్షేత్ర 15వ, మహా పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బోధన్ వీరశైవ జంగమ-లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో గురువారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర దేశాయ్, జిల్లా న్యాయస్థాన ఇంచార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ రావు ల చేతుల మీదుగా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా సమాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ శ్రీ క్షేత్ర కపిల ధార మన్మథ్ స్వామి పుణ్యక్షేత్ర మహా పాదయాత్ర శ్రీ 108 షరస్థల బ్రహ్మల దివ్య మంగళ ఆశీస్సులతో, సిద్దేశ్వర్ మహారాజు సుంకిని, మల్లికార్జున అప్ప, సంతోష్ మహారాజ్ సారథ్యంలో వీరశైవ జంగమ-లింగాయత్ సమాజ్ సౌజన్యంతో 2024 నవంబర్ 2న శనివారం బోధన్ పట్టణంలోని





జంగంగల్లిలో గల పురాణే (పౌడయ్య) మఠం నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్ నేతృత్వంలో ప్రారంభమై కార్తీక పౌర్ణమి నాడు మన్మథ్ స్వామి వారి దీవ్య జీత్త స్మరకాన్ని దర్శించుకునే వరకు కొనసాగుతుందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన వేల సంఖ్యలో వీరశైవ భక్తులు పాల్గొని భజనలతో, కీర్తనలతో సుమారు 15రోజుల పాటు పాదయాత్రగా బయలుదేరుతారని అన్నారు. చేపట్టిన కార్యక్రమంలో పట్టణ, మండల, గ్రామాల సమస్త వీరశైవ సమాజ్ సభ్యులందరు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను దిగ్విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ జంగమ సమాజ్ పట్టణ అధ్యక్షులు ఎం.నర్సింగ్ అప్ప, ఉపాధ్యక్షులు పౌడయ్య, రాజేందర్ కుమార్, లింగాయత్ సమాజ్ ప్రముఖులు యాదవ్ పటేల్, పురాణే అజయ్ కుమార్, పురాణే దిలీప్ కుమార్, ఎం.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయాలి...



**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్24..**

హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 25, 26న నిర్వహించే రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గైని రాములు, యేషాల గంగాధర్ లు పిలుపునిచ్చారు. గురువారం ఎన్.పి.ఆర్.డి. నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని కుమ్మన్ పల్లి గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గైని రాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించి పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గైని రాములు, యేశాల గంగాధర్ లు మాట్లాడుతూ అక్టోబర్ 25,26న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర నాలుగవ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర గ్రామీణ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సభ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.పి.ఆర్.డి.వెంకట్, వక్తలు ముత్తినేని వీరయ్య, చైర్మన్ టీవిసిసి. మురళి ధరన్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్.పి.ఆర్.డి. ఉమర్ ఖాన్ చైర్మన్ హెలెన్కెల్లర్ విద్యాసంస్థల చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి ఎం.అడవయ్య, సంబు రాజన్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయమ్మ, మహిళా విభాగం కన్వీనర్ వీరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ప్రతినిధులు ముఖ్యులు వికలాంగులందరూ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులు పెద్ద ఎత్తున విచ్చేసి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోకల నాగలక్ష్మి, ఆవుల సాయిలు, మంగలి సాయిలు, గోపి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయుసి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 24 :**




ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు.గురువారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ,భారతదేశంలో 1920 అక్టోబర్ 31వ తేదీన ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని కార్మికుల కు కనీస వేతనాలు,పనిగంటలు,పని భద్రత ఉండాలని భారత దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాడి చట్టాలు సాధించి పెట్టిన ఏకైక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు.105 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులు జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ జయంతి ఉత్సవాల్లో కార్మికుల పోరాడి సాధించుకున్న 29 చట్టాల రద్దు పై,పని గంటల పెంపు,కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిన భూమి కార్మిక వర్గాన్ని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం చేయాలని అన్నారు.ఈనెలలో దీపావళి పండుగ వస్తున్నందున 30,31వ తేదీలలో ఈ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు ఏర్పాట్లు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు టి .చక్రపాణి అధ్యక్షత వహించగా నాయకులు హనుమాన్లు,దేవేందర్,అనిల్,పరుశు రాం,కవిత,రాధా,కుమార్,ప్రసాద్,సంపత్,స్వరూప,భార తి,సాయన్న,సాయిలు,సలీం,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కలిసిన ఉద్యోగ సంఘ నాయకులు...

**వైద్య ఆరోగ్య సిబ్బంది సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తి జనార్ధన్**

**కబురు న్యూస్ హైదరాబాద్ అక్టోబర్ 24**



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గురువారం ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి జనార్దన్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేందుకు హెల్త్ వెల్ఫేర్ ట్రస్టును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి దీపావళి కానుకగా ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తానని ఆయన ఉద్యోగ సంఘ నాయకులకు హామీ ఇచ్చారన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాడంతో పాటు, 317 జీవో కు సంబంధించిన ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలియజేయగా ఈనెల 26న క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రపంచ స్థాయి టౌన్షిప్ ను కేటాయించాలని కోరగా ఉద్యోగుల సంక్షేమం కోసం ఉన్నతంగా ఆలోచించినా ఉద్యోగ సంఘాల చైర్మన్ లచ్చిరెడ్డిని ముఖ్యమంత్రి ప్రశంసించి ఉద్యోగుల కోసం 2000 ఎకరాలైన భూమిని కేటాయిస్తానని, అందుకు తగిన విధి విధానాలను సూచించాలని ముఖ్యమంత్రి జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డికి సూచించారు.

**వైద్య ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన కత్తి జనార్ధన్**

రాష్ట్రంలో ఆరోగ్య వైద్య సిబ్బంది సమస్యలను రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తి జనార్దన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వైద్య ఆరోగ్య సిబ్బందికి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం తో పాటు ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సిఎస్ శాంతా కుమారి, రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డాక్టర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తి జనార్దన్, ఉద్యోగ సంఘాల నాయకులు దేవిక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వరం... సి ఎమ్ సహాయనిధి..

**– కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**కబురు న్యూస్ కోరుట్ల:: అక్టోబర్ 24**
అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు గురువారం కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 28 లక్షల 4వేల రూపాయల విలువ గల 72 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్ప నర్సయ్య ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ వార్డు కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం జిందం లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు సంఘ లింగం మ్యాకల నర్సయ్య ఎంభేరి సత్యనారాయణ చిటిమేల్లి రంజిత్ గుప్తా రిజ్వాన్ పాషా ఏ ఆర్ అక్బర్ సోగ్రాభి చిలువేరి విజయ్ తెద్దు విజయ్ రూపాలత అశోక్ శ్రీరాముల అమరేందర్ కండ్లె నరేష్ జగనాథ్ లక్ష్మణ్ వాసిద్ ఆయుబ్ నర్సయ్య కరుణాకర్ రావు నరేష్ నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సుబ్లేడ్ గ్రామంలో పర్యటించిన శిక్షణ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు

**కబురు న్యూస్:ఖమ్మం,అక్టోబర్ 25:**
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం లోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గత నాలుగు రోజులుగా కేంద్రం నుండి వచ్చిన ఐఏఎస్ ఐపీఎస్ ట్రైన్ అధికారులు సుస్మిత రూపేష్ అభిషేక్ తరుణ్ ఉషా మీనల్ ఆధ్వర్యంలో గురువారం సుబ్లేడ్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా గ్రామపంచాయతీ ఆఫీస్ పని దినాలు ఏ విధమైన పరిపాలన కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారు అనే విషయాలపై గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా చర్చించడం జరిగింది తర్వాత సుబ్లేడ్ లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఇక్కడ ప్రభుత్వం ద్వారా వైద్య విధానాలు ఏ విధంగా అందుతున్నాయి వైద్య సేవ ప్రజలకు ఏ విధంగా అందిస్తున్నారు. ఇక్కడ మీకు ఏకోప్మెంట్స్ వైద్యులకు నిత్యవసరంగా కావాల్సిన మందులు ఏ విధంగా సరఫరా అవుతాయి ప్రభుత్వం నుండి మీ హాస్పిటల్ కు సరిపడా నిధులు వస్తున్నాయా లేదా మీరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఏ విధంగా అందిస్తున్నారు హాస్పిటల్స్ లో ఎంతమంది డాక్టర్స్ ఉన్నారు ఎంతమంది ఏఎన్ఎం లో ఉన్నారు అనే విషయాల మీద ఆరా తీయడం జరిగింది. హాస్పటల్ యొక్క విధివిధానము ఈ విధంగా ఉందని వైద్యాధికారి డాక్టర్ వసుంధర ను అడిగి తెలుసుకున్నారు ఆ తర్వాత పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి పోస్ట్ ఆఫీస్ లోని పని విధానాలలో గవర్నమెంట్ నుంచి వచ్చే సేవలు ఏ విధంగా అందిస్తున్నారని ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళుతున్నారా లేదా తీసుకెళ్తే మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా లేవని విషయాలను అరదీసినారు ఆ తర్వాత నాగార్జున గ్రామీణ బ్యాంక్ కొన సందర్శించి బ్యాంకులోని పని దినాలను రైతులకు గ్రామ ప్రజలకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారు రైతులకు గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రభుత్వ రుణాలను ఏ విధంగా అందిస్తున్నారు అనే విషయాల మీద ఆరా తీయడం జరిగింది తరువాత గ్రామంలో బాలాజీ వెంకటేశ్వర స్వామి గుడి యొక్క విశిష్టతను తెలుసుకొని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ గుడి 12వ శతాబ్దానికి సంబంధించిన ని పూజారి వారికి తెలియపరిచినారు ఈ గుడికి చాలా విశిష్టత ఉండదని వాళ్ళ విషయాలను పూజారి గారు తెలియపరచడం జరిగింది ఆ తర్వాత గ్రామపంచాయతీ ప్రాంగణంలో కార్యదర్శి శ్రావణ్ డిప్యూటీ తహసిల్దార్ నరసింహ రావు ఎంపీ ఓ సూర్యనారాయణ తో మాట్లాడుతూ ప్రభుత్వము నుండి వచ్చే పథకాలను గ్రామపంచాయతీ పరిధిలో ఏ విధంగా అమలు చేస్తున్నారు గ్రామము యొక్క పరిశుభ్రత సాయి ట్రైన్స్ సీసీ రోడ్స్ మురికివాడలు లేకుండా మనకు చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా పరిశుభ్రతను పాటించాలని హాస్పిటల్స్ లో డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని రోడ్ సైడ్ లగలు ఇరువైపులా ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలని వారు పంచాయతీ కార్యదర్శి కి తెలియజేయడం జరిగింది గ్రామ పంచాయతీ యొక్క రూపు రేఖలు ప్రభుత్వం ఇచ్చే పథకాల ద్వారా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చని వాటిని గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా కామానికి వచ్చే నిధులను ద్వారా గ్రామాన్ని అభివృద్ధి పరచాలని సూచించడం జరిగింది. వారు చేసిన అధ్యయనములో ప్రధాన అంశంగా మురికివాడలు సైడ్ కాలువలు ప్లాస్టిక్ బాటిల్ వినియోగంపై శ్రద్ధ పెట్టాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జూనియర్ ట్రైనీ కలెక్టర్స్ సునీత రూపేష్ అభిషేక్ తరుణ్ ఉష మీనల్ డిప్యూటీ తహసీల్దార్ నరసింహారావు డాక్టర్ వసుంధర ఎం పి ఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి.



**–కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**

**కబురు ప్రతినిధి, మెట్ పల్లి, అక్టోబర్ 24.**
గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తూ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేండ్ల పాటు అధికారంలోకి ఉండి గల్ఫ్ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. ఎంతోమంది గల్ఫ్ కార్మికులు విదేశాల్లో గత పది సంవత్సరాల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత పది సంవత్సరాల్లో ఎంతోమంది గల్ఫ్ కార్మికులు ఇక్కడి నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోయారని, అయినప్పటికీ వాటిపైన గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి ఈ సందర్భంగా ముందడుగు వేసిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గాజుల శ్రీనివాస్ గౌడ్ నియామకం

**కబురు న్యూస్:వెల్గటూర్ అక్టోబర్24:**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం తాళ్ల కొత్తపేట గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ గౌడ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నియమక పత్రాన్ని శ్రీనివాస్ గౌడ్ కు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ: గతంలో జగిత్యాల జిల్లా ఉద్యమకారుల కోఆర్డినేటర్ గా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్ జిల్లాలో ఉద్యమకారుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని అందుకు గాను వారిని గుర్తించి శ్రీనివాస్ గౌడ్ కు రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం కమిటి సభ్యుడిగా నియమించడం జరిగిందని అన్నారు. అనంతరం నూతనంగా నియామకం అయిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు గాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ: నాకు రాష్ట్ర క్షమిటి లో చోటు కల్పించిన రాష్ట్ర నాయకులకు, నాకు అన్ని విధాల్లో అండగా నిలిచిన జిల్లా,మండలాల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. మును ముందు కూడా ఉద్యమకారుల సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తుతూ సమస్యలు పరిష్కరించే విధంగా తమ వంతు కృషి చేస్తానని అన్నారు. వీరి నియామకం పట్ల జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్,ఎండపల్లి మండల అధ్యక్షురాలు జాడి విజయ వెల్గటూర్ మండల అధ్యక్షురాలు సత్యవతి తో పాటు తరాల విజయ,ముద్దం మనెమ్మ మరియు జిల్లా మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కబురు నిజాంపేట్ ప్రతినిది**
నిజాంపేట మండల పరిధిలోని నందగోకులం నగరం తండా గ్రామాలలో గురువారం రోజున రామయంపేట సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని, ప్రైవేటు దళారులకు అమ్మి మోసపోవద్దని, రైతులు ధాన్యాన్ని మ్యాచర్ వచ్చే విధంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలనివారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, వెంకట స్వామి గౌడ్, నగేష్ యాదవ్, రవి నాయక్, గేమ్ సింగ్,అరుణ్, రాజు యాదవ్, రైతులు ఆంజనేయులు, మల్లేశం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు అక్టోబర్ 25న దీపావళి బోనస్ చెల్లింపు,

**– ఏఐటియుసి నాయకుల వెల్లడి.**

**కబురు రామగుండం అక్టోబర్, 24:**
సింగరేణి లో దీపావళి పండుగ బోనస్ రూ. 93,750/- లు అక్టోబర్ 25 న కార్మికులకు, ఉద్యోగులకు చెల్లించుటకు యాజమాన్యం నిర్ణయించిందని గుర్తింపు సంఘం ఏఐటీయుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 31 న దీపావళి పండుగ ఉన్నందున సింగరేణి లో కార్మికుల కు దీపావళి బోనస్ చెల్లించాలని గుర్తింపు సంఘం ఏఐటీయుసి యాజమాన్యాన్ని కోరిన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారని వారు తెలిపారు.

## నిత్యం ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్న - భూక్యా సురేష్ నాయక్




**కబురు న్యూస్ : ఖమ్మం అక్టోబర్ 25:**
పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం,వరంగల్ క్రాస్ రోడ్ లో వున్న ప్రజా సమస్యలను రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఆదేశాలతో నిత్యం ప్రజల మధ్యలో వుంటూ సమస్యలను పరిష్కరిస్తున్న పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ మీద హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు గురువారం నాడు ఖమ్మం రూరల్ మండలం,వరంగల్ క్రాస్ రోడ్ లో పలు ప్రజా సమస్యలను స్థానిక ప్రజలు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగా అయన ఖమ్మం రూరల్ మండల ఏం పి ఓ రాజారావు దృష్టికి తీసుకెళ్లడం తో సెక్రెటరీ మద్దెల రవి తో స్వయంగా వరంగల్ క్రాస్ రోడ్ కు వచ్చి ప్రజల సమస్యలైన పారిశుధ్యం, శానిటేషన్, లైట్స్, రోడ్ల వెంట ఉన్న చెత్త, పలు సైడ్ డ్రెయిన్స్ శుభ్రం చేయుట గూర్చి మరియు ఇంటర్నల్ రోడ్స్ యొక్క ప్యాచ్ వర్క్స్,దోమల నివారణకు ఫాగింగ్ వంటి పలు సమస్యలను సెక్రెటరీ తో చెప్పి అన్ని సమస్యలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.వెంటనే స్పందించి ప్రజల సమస్యలను పూర్తి చేయిస్తానని హామి ఇచ్చిన ఖమ్మం రూరల్ మండల ఏం పీ ఓ రాజారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్.

## వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఇబ్రహీంపట్నం పోలీసులు.



**కబురు ప్రతినిధి, మెట్ పల్లి, అక్టోబర్ 24.**
జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అను అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పరిసరాలను చూపించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నందు గల పలు రికార్డ్స్ గురించి తెలుపుతూ ప్రతిరోజు పోలీసు వారి వీధినిర్వాణ గురించి వివరించడం జరిగిందని , పోలీస్ స్టేషన్లో రైటర్ విధులు, ఆయుధ గదిని చూపించినట్లు రణం ప్రతినిధితో ఎస్ఐ అనిల్అన్నారు.

## పత్తి, వరి చేన్లతో బిజీగా మారిన రైతాంగం..

## గ్రామాలలో ఏర్పడిన కూలీల కొరత..

- పక్క ఊర్లో నుండి కూలీలను తరలిస్తున్న ఆసాములు..
- పత్తి ధర పెంచాలంటూ రైతులు ఆవేదన...



**కబురు న్యూస్, ప్రతినిధి,వీణవంక, అక్టోబర్ 24.**



వీణవంక మండల పరిధిలోని గ్రామ గ్రామాన ఒకేసారి వరి చేనులు, పత్తి చేనులతో మండల రైతాంగం బిజీ బిజీగా మారింది. వరి పంట ఖరీఫ్ సీజన్ కోతలు ప్రారంభమైనప్పటికీ,రైతులు ఎక్కువగా పచ్చి వడ్ల అమ్మకంలో ఆసక్తి చూపుతూ, వర్షాభావ పరిస్థితుల దృష్టితో ఉంచుకొని వరి ధాన్యాన్ని ఆరబోయకుండా అమ్మకాలు చేస్తున్నారు. మరోవైపు సమయం సందర్భం లేకుండా కురుస్తున్న ఆకస్మిక వర్షాలకు పత్తి రైతులు ఆగమవుతున్నారు.ఒకేసారి పత్తి,వరి చేన్లలో పనులు ప్రారంభంతో మహిళా కూలీల కొరత అధికంగా ఏర్పడింది. పత్తి చేనులో వర్షం కురిసింది అంటే ప్రతి తేమతో నల్లగా మారి, పత్తిలో మొలకలు, నాణ్యత తగ్గి,ధర తగ్గుతుందని భయంతో కూలీలకు అదనంగా రూపాయలు చెల్లించి, పక్క ఊళ్ళ నుండి ట్రాలీలలో, ఆటోలలో కూలీలను తీసుకు రావడం జరుగుతుంది. నర్సింగాపూర్ గ్రామ రైతు పోతరవేన సమ్మయ్య మాట్లాడుతూ... పత్తి చేనులోపండిన పంట అప్పులకు, కూలీలకు, పెట్టుబడులకి సరిపోతుందని, పత్తి రైతులనుఆదుకోవాలని,క్వింటాలుకు కనీసం మద్దతు ధర 10,000 రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సీసీఐ ద్వారా కొనుగోలు జరిపి, రైతులను అప్పుల బాధ నుండి కాపాడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోకి నాగుపాము



**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 24**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోకి నాగు పాము బుసలు కొట్టుకుంటూ రావడం జరిగినది హమాలీలు రైతులు వ్యవసాయ మార్కెట్ సిబ్బంది భయభ్రాంతులకు గురి కావడంతో మార్కెట్ ఆఫీసులో పనిచేస్తున్న అప్పాల నాగర్జున పామును చాకచక్యంగా పట్టుకొని బయటికి పంపించడం జరిగినది పాములు పట్టుకున్న తీరును చూస్తే ఆశ్చర్యానికి గురి చేయడంతో పాటు అందరూ ఊపిరి పీల్చుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజా. రైతులు, కార్మికులు వ్యాపారస్థులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను పరిష్కరించాలి..



- టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు...

**కబురు న్యూస్, అక్టోబర్24/ హుజురాబాద్: ప్రతినిధి**

హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం అందించిన నివేషణ స్థలాల సమస్యను పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాదులోని గాంధీభవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు. అనంతరం హుజురాబాద్ జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాలకు సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కో- కన్వీనర్లు కాయిత రాములు ,నిమ్మటూరు సాయికృష్ణలు మాట్లాడుతూ.... గత 20 ఏళ్లుగా హుజురాబాద్ లో పాత్రికేయులుగా కొనసాగుతున్న తమకు గత ప్రభుత్వం కేసీ క్యాంపులో నివేశన స్థలాల ను అందజేసిందని, దీనికి సంబంధించి నెలకొన్న కోర్టు సమస్యను ఈఎన్ సి సర్టిఫికెట్ అందించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరించాలని టిపిసిసి అధ్యక్షున్ని కోరినట్టు తెలిపారు. జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌను కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అడక్ కమిటీ సభ్యులు పోతరాజు సంపత్, సభ్యులు తాటిపాముల దేవేందర్ లు ఉన్నారు.

# తల్లిదండ్రుల కలలను సాకారం చేసిన తనయుడు

- బి హెచ్ యు, లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఎంపికైన తెలంగాణ బిడ్డ

**కబురు న్యూస్, అక్టోబర్ 24/ హుజురాబాద్ ప్రతినిధి**



హుజురాబాద్ తెలంగాణలో యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు వెల్లువలా వస్తున్నాయి. వాటిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కొన్ని ఉన్నాయి. తాజాగా కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ మండలంలొని రాంపూర్ గ్రామానికి చెందిన డా. గోసికొండ శ్రీరాములు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలోని సామాజిక శాస్త్ర విభాగంలో ( డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ) సహాయ ఆచార్యులు (అసిస్టెంట్ ప్రొఫెసర్) గా ఎంపికయ్యారు. చేనేత కుటుంబానికి చెందిన కీ.శే. గోసికొండ కనకలక్ష్మి - జనార్ధన్ దంపతులకి వారి కుమారుడిని ప్రభుత్వ టీచర్ గా చూడాలనే ఆశయం ఉండేది. శ్రీరాములు 2016 లో తన నాన్నను కోల్పోతే, ఐదు నెలల కిందట తన తల్లిని కోల్పోయాడు. అయినప్పటికీ, వారి చివరి కోరికను తీర్చడానికి, దేశంలోని ఎన్నో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోని ఉద్యోగ ఖాళీలకు దరఖాస్తులు చేసుకుంటూ, ఇంటర్వ్యూలకు వెళ్తున్నాడు. భగీరథ ప్రయత్నం చేసిన శ్రీరాములు కు దేశంలోనే పురాతనమైన, ఎంతో గొప్ప చరిత్ర కలిగిన, అతిపెద్ద విశ్వ విద్యాలయం అయిన బెనారస్ హిందూ యూనివర్శిటీ లో ఉద్యోగం సాధించాడు. డి ఎస్ సి- 2006, లో రెండు మార్కుల తేడాతో ప్రభుత్వ టీచర్ ఉద్యోగం చేజారిపోయింది. అయినప్పటికీ, శ్రీరాములు ఏ మాత్రం కుంగిపోకుండా, ఉస్మానియా విశ్వవిద్యాలయం, క్యాంపస్ లో ఎం ఈ డి, ను చదివిన అనంతరం ఎం ఏ,సామాజిక శాస్త్రం, ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో పూర్తి చేశాడు. శ్రీరాములుకు చదువు పట్ల ఉన్న ఆసక్తి, పట్టుదలను గమనించిన హెచ్ సి యు, ప్రొఫెసర్లు - డా. నాగరాజు గుండిమేడ, డా. చంద్రి రాఘవ రెడ్డి లు పరిశోధన వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించారు. అలా ఎంపిల్, పి హెచ్ డి, లను డా. నాగరాజు గుండిమేడ గారి మార్గదర్శకంలో పూర్తిచేశాడు. 'సిరిసిల్ల నేతన్నల కుటుంబాల్లో విద్య' అనే అంశంపై ఎంపిల్, అలాగే 'తెలంగాణలోని ఒక పట్టణంలో ప్రైవేట్ స్కూల్ ఎంపికకు గల సామాజిక కారణాలు' అనే అంశం పై పి హెచ్ డి, పరిశోధన చేశాడు. అలా పరిశోధన చేస్తూనే కుటుంబాన్ని పోషించడానికి తన గైడ్ వద్ద ప్రాజెక్ట్ లు చేశాడు. పరిశోధన అనంతరం సికింద్రాబాద్ (అల్వాల్) లోని లయోలా కాలేజీ లో ఐదున్నర సం.లు పని చేశాడు. ఆ తర్వాత, మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోనున్న 'నర్సీ మూంజీ డీమ్డ్ యూనివర్సిటీ వమ్స్ గత మూడు సం.ల నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నాడు. మంచి జీతం వస్తుంది, ఈ జీవితానికి ఇంకేం కావాలని శ్రీరాములు అనుకోలేదు. తన తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న ఆశయ సాధనకు నిత్యం ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. డిల్లీ లో నున్న స్వర్ట్, కొన్ని పేరుగాంచిన కాలేజీ ల్లో ఉద్యోగానికి ఇంటర్వ్యూ వరకు వెళ్లినా, ఫలితం దక్కలేదు. అయినా మొక్కవోని దీక్షతో, ఆత్మ ధైర్యం తో, సానుకూల దృక్పథంతో ఉద్యోగాలకు అప్లై చేశాడు.చివరగా బి హెచ్ యు, లో ఉద్యోగానికి ఎంపికై, 23/10/2024 బుధవారం రోజున విధుల్లో చేరాడు. బ్రతికుండగానే తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజుల్లో, తల్లిదండ్రుల మరణాంతరం కూడా వారి కలలను సాకారం చేసిన శ్రీరాములు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. తన విజయం పట్ల తనకు చదువు చెప్పిన గురువులు, అక్కలు, భావలు, భార్య, కొడుకు, బంధువులు, మిత్రులు, గ్రామ వాసులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.

# న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు పోస్ట్ కార్డు ఉద్యమం.

- ఆలిండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ (గ్రూప్/ సి) రాష్ట్ర అధ్యక్షులు యు మహేందర్ ,

**కబురు న్యూస్, అక్టోబర్ 24/హుజురాబాద్: ప్రతినిధి**





హుజురాబాద్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో కేంద్ర పోస్టల్ జే సి ఏ తీసుకున్న నిర్ణయం ప్రకారము దేశవ్యాప్తంగా మూడు రోజులపాటు జరగనున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు హుజురాబాద్ ప్రధాన కార్యాలయం లో అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న రాంచీ హైకోర్టు ఇచ్చినటువంటి తీర్పును అమలు చేసి పూర్వపు స్థితిని అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం గ్రూప్ సి మరియు సమాఖ్యకు గుర్తింపు తో పాటు అన్ని సౌకర్యాలను కల్పించాలని, ఇటీవల ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ సిస్టం మరియు నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని యధావిధిగా కొనసాగించాలని ,ఎనిమిదవ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి 2026 జనవరి ఒకటో తేదీ నుండి నూతన వేతనాలను కేంద్ర ఉద్యోగులకు అందించాలని ,గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవకులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలుపరిచి రెగ్యులర్ ఉద్యోగులతో సహా సివిల్ సర్వెంట్ స్టేటస్ను కల్పించాలని పోస్టల్ ఆపరేటివ్ ఆఫీసులలో వారానికి ఐదు రోజుల పని దినాన్ని అమలుచేయాలని, చనిపోయిన పోస్టల్ ఉద్యోగుల కుటుంబాలలో వంద శాతం కారుణ్య నియామకాలు చేపట్టాలని, పోస్టల్ శాఖలో ఖాళీగా ఉన్న అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ తమ న్యాయమైన డిమాండ్లను పోస్ట్ కార్డు ద్వారా ప్రధానమంత్రి కి ఐటీ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి కి పోస్టల్ డైరెక్టర్ జనరల్ మరియు కార్యదర్శికి తెలుపుతూ తమ న్యాయమైన డిమాండ్లు సాధించేవరకు ఉద్యోగుల పోరాటం కొనసాగుతుందని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా పోస్టులు ఎంప్లాయిస్ యూనియన్ గ్రూప్ సి రాష్ట్ర అధ్యక్షులు యు మహేందర్ , బ్రాంచ్ అధ్యక్షులు పి రవికుమార్ గ్రూప్ సి నాయకులు పి అమర్నాథ్ రెడ్డి సిహెచ్ గోపి కిషన్ ,సిహెచ్ ప్రవీణ్, కే సందీప్ ,ఎం శ్రీనివాస్ , గౌరవ కుమార్ వర్మ పోస్ట్మాన్ అండ్ ఎం టి ఎస్ డివిజనల్ కార్యదర్శి భానోత్ తిరుపతి నాయక్, సంకటి హరీష్, గ్రామీణ డాక్ సేవకుల సంఘం నాయకులు బి సతీష్ కుమార్, ఎం స్వామి, ఏం రాజేష్ ,ఎల్ శివాజీ ,పి సాయి కిరణ్ మరియు అపూర్వ తదితరులు పాల్గొన్నారు

# మాలల మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**కబురు న్యూస్, అక్టోబర్ 24/హుజురాబాద్: ప్రతినిధి**

హుజురాబాద్ స్థానిక అంబేద్కర్ కూడలి వద్దమాలల మహా పాదయాత్ర కరపత్రాన్ని మాల మహానాడు నాయకులు ఆవిష్కరణ చేశారు. ఇందులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, వెన్న రాజులు మాట్లాడుతూ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం 6-1 మెజారిటీతో ఎస్సీ ,ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని ఇచ్చిన గైడ్ లైన్స్ అంబేద్కర్ ఆశయాలపై ఒక గొడ్డలిపెట్టుగా మారిందని అన్నారు .దళితులను రాజ్యాధికారానికి దూరం చేయాలన్న కుట్రతో ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపి రాజకీయ పార్టీలను ,ప్రభుత్వాలను ఒక వర్గం వారు పనిగట్టుకుని దళిత సమాజాన్ని తప్పుతో పట్టిస్తూ పబ్బంగ దుపుకుంటు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని అన్నారు.వర్గీకరణ వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ "మాలల మహాపాదయాత్ర "కొనసాగుతుంది .ఈపాదయాత్ర25అక్టోబర్ 2024రోజున భద్రాచలం లో ప్రారంభమై హైదరాబాదులో నవంబర్ 1న బారీ భహిరంగ సభ తో ముగుస్తుంది. ఈ పాదయాత్ర ఒక 1000 కిలోమీటర్లు,16 జిల్లాల మీదుగా,36 నియోజకవర్గ కేంద్రాల మీదుగా మహాపాదయాత్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే మొదలగు నాయకుల స్ఫూర్తితో కొనసాగుతుంది. ఈ మహా పాదయాత్ర హుజురాబాద్ కు తేదీ 09.11.2024 వ రోజున చేరుకుంటుందని,ఈ మహా పాదయాత్రలో మాల,మాల ఉప కులాలకు చెందిన వివిధ ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు, విద్యార్థులు ,మహిళలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు సొల్లు బాబు, తోగరు స్వామి ,పసుల స్వామి కోడం నర్సింగం, కర్రె తిరుపతి, జూపాక నరసింహం, బందెల హరీష్, సొల్లు దశరథం, జూపాక శ్రీనివాస్, పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాల తోనే కార్మిక సమస్యలు పరిష్కారం..

- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి..

**కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 24.**



వీణవంక మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం ఆవరణలో పిల్లి రవియాదవ్ అధ్యక్షతన ప్రజా సంఘాల సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, వాసుదేవ రెడ్డి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ లు హాజరయ్యారు.ఈ సమావేశంలో మిల్కూరి వాసు దేవ రెడ్డి మాట్లాడుతూ.... కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజలపై పెనుబారాలు మోపుతూ,రాష్ట్రాల హక్కులనుకాలరాస్తూ,కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుతుందని,ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు వ్యక్తులకు దారదత్తం చేస్తూ,ఒకపక్క కార్మిక చట్టాలను కాలరాస్తూ, మరోపక్కరైతాంగానికివ్యతిరేకమైన నల్లచట్టాలను చేస్తూ,కొద్దిమంది పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కోట్లాదిమంది ప్రజల పైన భారాలు మోపుతుందని,ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు,కుటుంబానికి 15 లక్షల నలదనం,మేకిన్ ఇండియా, స్టార్ట్ ఆఫ్ ఇండియా, డిజిటల్ ఇండియా అంటూ కొత్తగా పరిశ్రమలు రాక యువతకు ఉపాధి కరువైందని,మరో ప్రక్కరైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని,2014 ఎన్నికల ముందు బిజెపి పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని తుంగలో తొక్కి,ఓట్లు సీట్లు లక్ష్యంగా అధికార పీఠాన్ని భద్రపరచుకునేందుకు,ప్రజల మధ్య వైశామ్యలు సృష్టిస్తూ,ఆర్థిక అంతరాలను పెంచుతుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మర్రి రవీందర్, పోతరవేన రవి,జునూతుల జనార్దన్ రెడ్డి, విజిగిరి సుధాకర్, కాల్వ సమ్మయ్య, కండే ఆశీర్వాదం, వరికోలు కృష్ణ,కండే సదయ్య,దాసారపు మల్లయ్య, వెంకటేష్ శంకర్, కుమార్,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# దసరా పోయి దీపావళి వస్తున్న పూర్తికాని రుణమాఫీలు ..????

– సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రుణమాఫీలు... గగ్గోలు పెడుతున్న రైతన్నలు..

కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, సెప్టెంబర్ 24.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రెండు లక్షల పైగా లోను తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తానని వాగ్దానం చేసి, రుణమాఫీని నాలుగు విడతల్లో చేస్తామని, మొదటి విడత 50,000రూపాయలు, రెండవ విడత లక్ష రూపాయలు, మూడో విడత 1,50,000 రూపాయలు,నాలుగో విడత 2,00,000 రూపాయలు మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి, మూడు విడతల్లో లక్ష యాభై వేల రూపాయల వరకు రుమాఫీ చేసి, నాలుగో విడత చేయాలంటే రైతులందరూ రెండు లక్షల పైన ఉన్న బ్యాంక్ అప్పులను చెల్లించాలని, ఆ తర్వాతే 2 లక్ష రుణమాఫీ వర్తిస్తుందని మెలిక పెట్టారు. నాలుగో విడత రుణమాఫీ, అలాగే మూడు విడతలో సాంకేతిక కారణాలలో మిగిలిపోయిన రుణమాఫీలను ఏక కాలంలో దసరా లోపే మాఫీ చేస్తామని, స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని, మళ్లీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీపావళి లోపు పూర్తి రుణమాఫీకి అమలు చేస్తామని అనడం విడ్డూరంగా ఉందని,




రుణమాఫీ కానీ రైతులు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రైతన్నమాఫీకి కట్టుబడి నాలుగు విడతలుగా చేస్తానని హామీ ఇచ్చి, మూడు విడతలు పూర్తి చేసి , నాలుగో విడతలో మాఫీ చేయాల్సిన రెండు లక్షల రుణమాఫీని ఎందుకు ఆలస్యం చేస్తుందని, రెండు లక్షల పైనున్న బ్యాంక్ రుణాలను, అప్పులు తెచ్చి చెల్లించామని, పండుగల పేరు చెప్పి పబ్బం గడుపున్నారని, అధికారుల నిర్లక్ష్యంతో, బ్యాంకార్ల నిర్లక్ష్యంతో, ఆధార్, ఈ కేవైసీ , సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన, మొదటి విడత, రెండో విడత, మూడో విడత రైతులకు కూడా రైతు రుణ మాఫీ చేస్తామని, జిల్లాస్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి, గ్రామ గ్రామాన రేషన్ కార్డు లేని రైతులను ఇంటింటికి సర్వే చేసి గుర్తించి ప్రణాళికలు తయారుచేసి, నెలలు గడుస్తున్న రైతు రుణమాఫీ జాడలేదని రైతులు కన్నీటి






పర్యంతంఅవుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు,రాష్ట్ర,జిల్లా, మండల స్థాయి అధికారులు రైతుల కన్నీటి బాధలు అర్థం చేసుకొని, రైతు రుణమాఫీ ని వెంటనే విడుదల చేయాలని వేడుకుంటున్నారు.

# సర్వాయిపాపన్న మోకుదెబ్బ

## గౌడసంఘము వరంగల్ జిల్లా సమావేశం

– హాజరైన రాష్టవ్యవస్థాపక అధ్యక్షులు జక్కేవీరస్వామి గౌడ్

కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 24
వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము జిల్లా కమిటీ జిల్లా నాయకులు నిర్వహించారు. ఈసమావేశానికి రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామిగౌడ్ హాజరై మాట్లాడుతు గౌడ గీతాకార్మికులు పలు సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతేనే పరిష్కారం అవుతాయని అన్నారు. గత మరియు ప్రస్తుత ప్రభుత్వాల దృష్టికి ఎన్నో సమస్యలు తీసుకు పోయామని దాని ఫలితమే సర్వాయిపాపన్న జయంతి వర్ధంతి ప్రభుత్వం నిర్వహిస్తోందని అలాగే నిరా ప్రాజెక్ట్ హైదరాబాద్ నక్లెస్ రోడ్ లో ప్రారంభించిందని అలాగే లిక్కర్ షాపుల్లో 15 శాతం రిజర్వేషన్ చనిపోయిన గాయపడిన గీతా కార్మికులకు 2 లక్షల నుండి 5 లక్షలు పెంచిందని బీసీ కార్పొరేషన్ ద్వారా కార్పొరేషన్



నుండి చెట్టు మీదికెల్లి పడ్డ,చనిపోయిన గీతా కార్మికులకు తక్షణ సహాయం కింద 15000వేలు చనిపోతే 25000 దహన సంస్కారాలు ప్రిన్సిపాల్ కార్యదర్శి బుర్రా వెంకటేశం గౌడ్ సహకారంతో అందించామని వీరస్వామి గౌడ్ అన్నారు. ఈ డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్ ద్వారా ఎంతోమంది బీసీ బిడ్డలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీ కుల గణన చేపట్టి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంచాలని అలాగే చెట్టు మిడికెల్లి పడ్డ గీతా కార్మికులకు గత రొండు ఏళ్లుగా ఆబ్కారీ శాఖ ద్వారా నిధులు విడుదలచేయ లేదని విడుదల చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు. పలు గీతా కార్మికుల సమస్యలపై త్వరలో రాష్ట కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అలాగే బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



ని ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని కలిసి పరిష్కాటానికి కృషి చేస్తామని సర్వాయి పాపన్న పోరు వారసులుగా సమస్యలపై గౌడ గీతా కార్మికులు కదలాలని వీరస్వామి గౌడ్ అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షునిగా కారే%శీ%గుల సురేష్ గౌడ్ ను జిల్లా నూతన అధ్యక్షునిగా నియమించినట్టు వీరస్వామి గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ రాష్ట కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ గౌడ్ రాష్ట కార్యవర్గ సభ్యులు రాం గోపాల్ గౌడ్ కొయ్యడ ప్రశాంత్ గౌడ్ కెక్కర్ల నాగయ్యగౌడ్ రాజేందర్ గౌడ్ మోడెం హరికృష్ణగౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాజు గౌడ్ యూత్ జిల్లా అధ్యక్షులు కళ్లేపు గణేష్ గౌడ్ జిల్లా మహిళ అధ్యక్షురాలు కెక్కేర్ల రాధిక శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి రావుల లక్ష్మణ్ గౌడ్ గౌడ సోదరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు.

కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.

**అధికారుల అండ దండలతో చేతులు మారుతున్న సర్కార్ భూమి.**

సిపిఎంనర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు.మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 70లో 124 ఎకరాల 6 గుంటల ప్రభుత్వ భూమిలో కొంతమంది రియాలిస్టేట్ వ్యాపారాలు 16 ఎకరాలను పట్టా గా మార్చుకొని హైదరాబాద్ కు చెందిన వారికీ అమూకుంటున్నారని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం 70 సర్వే నంబర్ పూర్తిగా ప్రభుత్వ భూమి, కానీ అందులో 16 ఎకరాలు ధరణి వచ్చిన తర్వాత ఎలా పట్టా గా మారిందని



ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన ఉన్నత అధికారులు లంచలకు పాల్పడుతు ప్రభుత్వ భూమని రియాలిస్టేట్ వ్యాపారులకు కట్టబెటడం సిగ్గుచేటన్నారు. గతంలో ఇదే సర్వే నంబర్ లో ప్రభుత్వం సుమారుగా 40 మందికి సర్టిఫికెట్లు ఇచ్చినా నేటికీ 6,7మంది రైతులకు పొజిషన్ చూపలేదాన్నారు. ఈ 16 ఎకరాలు హైదరాబాద్ కు చెందిన బడా బాబులు చేతులు మారుస్తూ ప్రభుత్వ ఆస్తికి గండీ కొడుతున్నారని మండిపడరు. ఇంతజరుగుతున్న జిల్లా ఉన్నతధికారులు స్పందించకపోవడం సరైనదికదాని గుర్తుచేశారు. జిల్లాలో ధరణి వచ్చిన తర్వాత అనేక భూములు మిస్ ఐయాయని రైతులు మోర పెట్టుకున్న సరిచేయలేని అధికారులు వారికీ లాభాలు ఇస్తున్న రియాలిస్టేట్ వ్యాపారులకు మాత్రం ధరణిలో లేనిదీ ఉన్నట్లుగా తయారు చేసి ఇస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఎం డిమాండ్ చేస్తుందాన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలతో 70 సర్వే నంబర్ లో జెండాలు పాతూతామనీ హెచ్చరించారు.

# రైతు ప్రయోజనాలే కే కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత....

– మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ..

కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 24
రైతులకు అండగా ఉంటూ, రైతు కు ప్రయోజనాలు చేకూర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం,తిమ్మాపూర్ మండలంలోని గొల్లపల్లి, నేదునూరు, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూరు, రాంహనుమాన్ నగర్, జూగుండ్ల గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమని భావిస్తూ, ఇందుకోసం ప్రభుత్వంపై ఆర్థిక భారం ఎంతైనా సరే అని కాంగ్రెస్ సర్కార్ ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఆరుగాలము శ్రమించి కష్టపడి పండించిన రైతులు ధాన్యాన్ని విక్రయించుకునేందుకు





ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదనే, కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేస్తున్నదన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే వేగవంతం వేగవంతం చేసిందని, ప్రస్తుతం మానకొండూర్ నియోజకవర్గంలో వరి కొనుగోళ్లు చురుగ్గా సాగుతున్నాయని, ప్రభుత్వము ఐకేపీ, సింగిల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు సాగుతున్నాయని, రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, రైతులు ఎలాంటి దిగులు చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి అనిల్, డి.శ్రీనివాస్ రావు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పింగళి కృష్ణారెడ్డి, రెడ్డి గాని రాజు, గంగుల లక్ష్మారెడ్డి, ఉప్పులేటి సతీష్, వడ్లకొండ తిరుపతి, బండిపల్లి తిరుపతి, బోయిని అంజయ్య, వేల్పుల యాదవ్, జంగ రామకృష్ణారెడ్డి, మణికంఠ రెడి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గవర్నమెంట్ ఆసుపత్రి ప్రారంభోత్సవం మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు.



కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.
నర్సాపూర్ నియోజకవర్గంలోని సంగారెడ్డి జిల్లాహత్నూర మండలం దౌల్తాబాద్ కేంద్రంలో ఒక కోటి 56 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన పిహెచ్సి భవనాన్ని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ కొండ సురేఖలు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా వైద్య సేవలు విస్తరించేందుకు ఈ పిహెచ్సి భవనాలు ఉపయోగపడతాయని మంత్రి అన్నారు రానున్న రోజుల్లో నర్సాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందని దానిలో భాగంగా హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేస్తున్నట్లు ప్రకటించారు జిల్లాలో మెడికల్ కాలేజీలతో పాటు మారుమూల ప్రాంతాల్లో సైతం అత్యాధునిక వైద్య సేవలను అందించినట్లు అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందని అన్నారు కార్యక్రమంలో సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి తోపాటు పెద్ద ఎత్తున అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయిన వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

కబురు న్యూస్,అక్టోబర్ 24/ హుజురాబాద్: ప్రతినిధి







హుజురాబాద్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో జరిగిన కబడ్డీ బాలుర మరియు బాలికల కబడ్డీ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి సౌత్ జోన్ లో జరిగే కబడ్డీ పోటీలకు ఎంపీక అయిన వివిఎస్ఆర్ డిగ్రి కళాశాల సింగపురం విద్యార్థులు,జి.రాహుల్ ప్రస్తుత శాతవాహన యూనివర్సిటీ కబడ్డీ టీమ్ కి కెప్టెన్ వ్యవహరిస్తున్నాడు,జె.వేణు,మరియు బాలికల నుండి బి.అర్చన,డి.నాగలక్ష్మీ.వీరు ఈ నెల 28న చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో జరిగే కబడ్డీ లో పోటీల్లో పాల్గొననున్నారు, మరియు బాలికలు వచ్చే నెల 26 న చెన్నై అలాగప్ప యూనివర్సిటీ లో జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నారు.వీరి సెలెక్షన్ పట్ల వివిఎస్ఆర్ డిగ్రి కళాశాల మేనేజ్ మెంట్ వొడితల సతీష్ కుమార్ ,వొడితల ఇంద్రనీల్, కళాశాల ప్రిన్సిపాల్ డా" వి.వి.ఎన్ హనుమకుమార్,ఫిసికల్ డైరెక్టర్ సిద్ధమల్ల విజయ్,మరియు అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# బొంతుపల్లిలో మంచినీటి పైప్లైన్ పనులు ప్రారంభం..

– గ్రామ స్పెషల్ ఆఫీసర్ నిజాముద్దీన్..



కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 24.
వీణవంక మండలంబొంతుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 2,3 వార్డులలో త్రాగు నీటి కొరకు నూతనంగా పైప్ లైన్ కోసం జడ్పీ నిధులు మూడు లక్షలు మంజూరు కాగా, బొంతుపల్లి మాజీ ఎం పి టీ సి చదువు స్వరూప -నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామ ప్రత్యేక అధికారి, (నాయబ్ తహసిల్దార్ ) నిజాముద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరై, త్రాగునీటి పైప్లైన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ...జడ్ పి నిధులు మంజూరు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కే రజిత,తాజా మాజీ ఉప సర్పంచ్ బావు సంపత్, మాజీ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక కబురు KABURU TELUGU DAILY





# తనతో నన్నెలా పోలుస్తారు..

కబురు సినిమా అక్టోబర్ 24..

బాలీవుడ్ నటి కృతిసనన్ నటించిన సరికొత్త చిత్రం 'దో పత్తి'. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన చిత్రమిది. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్‌గా అక్టోబర్ 25న ఇది విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే కృతిసనన్ ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొంటున్నారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన సోదరి నుపూర్ గురించి మాట్లాడారు. బంధువులు తమని ఒకేలా చూడరని అన్నారు. అందుకు తాను ఎన్నోసార్లు బాధపడ్డానని చెప్పారు. వారి ప్రవర్తన వల్ల చాలాసార్లు కోపం కూడా వచ్చిందన్నారు."నుపూర్, నేను ఎంతో సరదాగా ఉంటాం. అన్ని విషయాలు షేర్ చేసుకుంటాం. తను కూడా ఇటీవల నటిగా తెరంగేట్రం చేసింది. విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేస్తూ నటిగా గుర్తింపు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంది. మేమిద్దరం ఒకే రంగంలో ఉండటం వల్ల బంధువులు మాత్రం మమ్మల్ని పోల్చి చూస్తుంటారు. నాతో ఒకరకంగా తనతో మరోలా ప్రవర్తిస్తుంటారు. వారి ప్రవర్తన చూసి నేను చాలాసార్లు కోపం తెచ్చుకున్నా. మా ఇద్దరినీ పోల్చి చూడాల్సిన అవసరం ఏముంది? తను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఎన్నో రోజులు కాలేదు. నేను పరిశ్రమలోకి వచ్చినప్పుడు తను చాలా చిన్నది. నేను ఇక్కడి వచ్చి దాదాపు పదేళ్లు అవుతోంది. అలాంటప్పుడు మమ్మల్ని ఎలా పోలుస్తారు?" అని కృతిసనన్ ప్రశ్నించారు. నుపూర్ చాలా స్ట్రాంగ్ పర్సన్ అని అన్నారు. ఇలాంటివాటిని ఆమె పెద్దగా పట్టించుకోదని చెప్పారు.కృతిసనన్ సోదరిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నుపూర్ సనన్. తెలుగులో తెరకెక్కిన 'టైగర్ నాగేశ్వరరావు'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం ఆమె 'నోరానీ చెహరా' కోసం వర్క్ చేస్తున్నారు. మరోవైపు, 'దో పత్తి'తో కృతిసనన్ నిర్మాతగా మారారు.

# 'టాక్సిక్' టైటిల్ నా సలహానే.. ఎందుకు పెట్టామంటే

కబురు సినిమా అక్టోబర్ 24..



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది దీని ట్యాగ్ లైన్. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో యశ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు 'టాక్సిక్' అనే టైటిల్‌ను తనే సూచించినట్లు చెప్పారు. ఆ టైటిల్ పెట్టడానికి గల కారణాన్ని వివరించారు."పరిశ్రమలో ఇప్పటివరకు పిల్లల కోసం చాలా కథలు తెరకెక్కాయి. కానీ మేము ఈ సినిమాతో పెద్దలకు సందేశం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్‌లైన్ పెట్టాం. ప్రస్తుతం మనలో చాలామంది గందరగోళ పరిస్థితుల్లో ఉన్నాం. 'టాక్సిక్' అనే పదాన్ని ఎన్నో సందర్భాల్లో ఉపయోగిస్తాం. మనమందరం కూడా విషపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నాం అందుకే ఈ టైటిల్, ట్యాగ్‌లైన్ చాలా సందర్భోచితంగా అనిపించాయి. కథ వినగానే టైటిల్ సూచించా" అని యశ్ చెప్పారు.దర్శకురాలు గీతూమోహన్ దాస్ గురించి యశ్ మాట్లాడుతూ.. ఆమెకు మాస్ పల్స్ తెలుసన్నారు. గతంలో ఆమె ఎలాంటి సినిమాలు చేశారు.. వాటి ఫలితమేంటి? అన్నది కాకుండా ప్రస్తుతం ఏం కథ చెప్పాలనుకుంటున్నారనేది మాత్రమే చూసినట్లు చెప్పారు. ఆమెకు సినిమా అంటే ప్యాషనని.. ఈ చిత్రంలో మహిళా పాత్రలు చాలా ఉన్నాయని వెల్లడించారు. ఆ హీరోయిన్ల వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. యశ్ 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ నటి తారా సుతారియా ఇందులో భాగమయ్యారంటూ జరిగిన ప్రచారాన్ని తాజాగా ఆమె ఖండించారు. కథానాయికలుగా నలుగురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. మొదట సాయిపల్లవి పేరు బయటకురాగా.. ఆ తర్వాత కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీల పేర్లు వైరలయ్యాయి. ఈవిషయంలో అధికారిక ప్రకటన కోసం అందరూ ఎదురుచూస్తున్నారు.

# 'వార్ 2'లో పఠాన్?

కబురు సినిమా అక్టోబర్ 24..

సినిమాల్లో హీరోగా తన యాక్షన్‌తో ప్రేక్షకులను అదరగొడుతూనే.. అవకాశం వచ్చినప్పుడల్లా అతిథి పాత్రల్లో తళుక్కున మెరుస్తూ సందడి చేస్తుంటారు అగ్రకథానాయకుడు షారుక్ ఖాన్. ఇప్పుడాయన 'వార్ 2'లో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. "ఎన్టీఆర్, హృతిక్ కాంబినేషన్‌లో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. దీనికి అనుగుణంగానే భారీ యాక్షన్ సీక్వెన్స్, కొన్ని సర్‌ప్రైజ్‌లను ప్లాన్ చేస్తుంది చిత్రబృందం. ఇందులో భాగంగా షారుక్ ఈ చిత్రంలో 'పఠాన్' తరహా పాత్రలో మరోసారి సందడి చేయడానికి సన్నద్ధమయ్యారు. తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను కూడా ప్రారంభించారాయన" అని షారుక్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి ఈ చిత్రంలో ఈ ముగ్గురు అగ్రతారల సందడి చూడాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే.



# బిగ్ బాస్ గంగవ్వపై కేసు నమోదు. ఎందుకంటే.?

కబురు సినిమా అక్టోబర్ 24..

మైవిలేజ్ షో ద్వారా గుర్తింపు పొందిన గంగవ్వ చిక్కుల్లో పడ్డారు. గంగవ్వతో పాటు యూట్యూబర్ రాజు పై అటవీశాఖ అధికారులు, వైల్డ్ లైఫ్ కింద జగిత్యాల ఎఫ్.ఆర్. ఓ. పద్మారావు కేసు నమోదు చేశారు. 2022 సంవత్సరం మే నెలలో తీసిన ఓ వీడియోలో చిలుకను ఉపయోగించడంపై వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్ఓ పద్మారావు తెలిపారు యూట్యూబ్ ప్రయోజనాల కోసం చిలుకను హింసించి వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని ఉల్లంఘించారని ఫిర్యాదు చెయ్యడంతో జంతు సంరక్షణ కార్యకర్త గౌతమ్ ఈ ఘటనపై ఫిర్యాదు చేసినట్లుగా ఎఫ్ఆర్ఓ తెలిపారు. దీంతో యూట్యూబర్ రాజు 25వేల రూపాయల ఫైన్ కట్టారు.బిగ్ బాస్ గంగవ్వపై కేసు నమోదు.ఈ విషయం ఇలా ఉండగా ప్రస్తుతం గంగవ్వ ప్రముఖ ఎంటర్టైన్మెంట్ చానెల్ అయిన స్టార్ మాలో ప్రసారం అవుతున్న తెలుగు బిగ్ బాస్ 8 వ సీజన్ లో కంటెస్టెంట్ గా పాల్గొంటుంది. గతంలో 4 వ సీజన్ లో కంటెస్టెంట్ గా పాల్గొని ఆడియన్స్ ని బాగానే ఆకట్టుకోగా ఈసారి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా కంటెస్టెంట్ గా ఎంట్రీ ఇచ్చింది.



# నటన జీవితంలో ఓ భాగం మాత్రమే



కబురు సినిమా అక్టోబర్ 24..

బాలీవుడ్‌లో అత్యంత ప్రేక్షకాదరణ పొందిన నటీమణుల్లో కాజోల్ ఒకరు. 90ల నాటి ఈ స్టార్ ఇప్పటికీ చిత్రాలు, సిరీస్‌లతో అలరిస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాల మధ్యలో గ్యాప్ ఎక్కువ తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. ఇండస్ట్రీలో తనలా ఏ హీరోయిన్ కూడా గ్యాప్ తీసుకోలేదని వెల్లడించారు.'నా ఫిల్మోగ్రఫీ చూస్తే.. ఇండస్ట్రీలో చాలా తక్కువ పని చేసిన నటిని నేనే అనిపిస్తుంటుంది. జీవితంలో నటన ఓ భాగమే కానీ.. నటనే జీవితం కాదని మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. అందుకే కొన్ని రోజులు సినిమాలు చేసి మధ్యలో విరామం తీసుకున్నాను. పిల్లలకు అవసరమైనప్పుడు వాళ్లతో ఉన్నాను. మళ్లీ సినిమాల్లో నటించడం మొదలుపెట్టాను. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు నన్ను ఎంతోమంది అభిమానులు ఆదరిస్తున్నారు. వారందరికీ రుణపడి ఉంటాను. కావాలనుకున్నప్పుడు వర్క్ చేస్తాను. కుటుంబానికి అవసరమైనప్పుడు విరామం తీసుకొని వాళ్లతో ఉంటాను' అని చెప్పారు.ప్రస్తుతం కాజోల్ నటించిన 'దో పత్తి' విడుదలకు సిద్ధంగా ఉంది. అక్టోబర్ 25 నుంచి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కృతిసనన్ తొలిసారిగా ద్విపాత్రాభినయంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో కవలలైన అక్కాచెల్లెళ్ల గురించిన రహస్యాలను వెలికితీసే పోలీసు అధికారి పాత్రలో కనిపించనుంది కాజోల్. 'బ్లూ బటర్ ఫ్లై ఫిల్మ్స్' పతాకంపై కృతి నిర్మిస్తున్న తొలి చిత్రమిది. షహీర్ షేక్, తన్వీ అజ్మీ, బ్రిజేంద్ర కాలా కీలకపాత్రలు పోషించారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com